ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
12-11-2024
మంగళవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 67 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



హైదరాబాద్‌ను కాలుష్యం నుంచి కాపాడే ప్రయత్నాల్లో భాగంగా కాలుష్య నియంత్రణపై త్వరలోనే సమగ్రమైన విధానం ప్రకటిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. కాలుష్య నియంత్రణలో భాగంగా ఓఆర్ఆర్ పరిధిలో కొత్తగా 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశ పెట్టనున్నట్టు తెలిపారు. నగరంలోని రవాణా శాఖ కమిషనర్ కార్యాలయానికి వచ్చిన తొలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కొత్తగా ఎంపికైన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లకు AMVI నియామక పత్రాలను అందించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పది నెలల్లో 50 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం

ఈ సందర్భంగా గడిచిన పది నెలల్లో ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలను విడమరిచి చెప్పారు. నగరంలో కాలుష్యం తగ్గించడం, మూసీ పునరుజ్జీవం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్ ఆటోలను అందుబాటులోకి తీసుకురానున్నాం. రవాణా శాఖలో లైసెన్స్, రిజిస్ట్రేషన్ వంటి సేవలు అందించడంలో ప్రజలతో గౌరవప్రదంగా వ్యవహరించాలి. తెలంగాణలో గడిచిన పదేళ్లలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఒక్కో చిక్కుముడి విప్పుతూ పది నెలల్లో 50 వేల వరకు ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందించిన సమయంలో తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం చూసిన సందర్భం తనకు

...మిగతాది 2 లో

# ప్రజాభిప్రాయ సేకరణలో కలెక్టర్ పై దాడి

విరాకాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. స్థానిక రైతులు కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అధికారుల వాహనాలపై రాళ్లు, కర్రలతో దాడి చేశారు. దీంతో పోలీసులు అప్రమత్తమై ఆందోళన కారులను అడ్డుకున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. ఫార్మా సంస్థ ఏర్పాటుకు సంబంధించి భూసేకరణకోసం దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన రైతులతో ప్రభుత్వం కొద్దికాలంగా సంప్రదింపులు జరుపుతోంది. ఫార్మా సంస్థ ఏర్పాటును రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.



**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 11:**

ఫార్మా పరిశ్రమ ఏర్పాటుకోసం అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని దుద్యాల శివారులో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కొడంగల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కడా) ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగనాయక్, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ తదితరులు వెళ్లారు. దుద్యాల శివారులో ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేస్తే.. రైతులు మాత్రం లగచర్లలోనే ఉండిపోయారు. దీంతో కలెక్టర్, అధికారులు రైతులు ఉన్న ప్రాంతానికి వెళ్లారు. కలెక్టర్, అధికారుల వాహనాలు గ్రామం వద్దకు చేరుకోగానే రైతులు ఒక్కసారిగా రాళ్లు, కర్రలతో దాడికి దిగారు. ఈ రాళ్లదాడిలో

...మిగతాది 2 లో



2 లో

# 2.94 లక్షల కోట్లతో బడ్జెట్

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌కు అంకెలకు మించిన ప్రాధాన్యం ఉందన్నారు. గత ప్రభుత్వ విధానాలతో ఆర్థిక రంగం కుదేలైందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రాజెక్టులన్నీ స్తంభించిపోయాయని, ముఖ్య పథకాలకు చెల్లింపులు జరగలేదని ఆరోపించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాల్సి ఉందని చెప్పారు. సంక్రాంతి నాటికి "గుంతలు లేని రహదారుల ఆంధ్ర" తమ లక్ష్యం అన్నారు మంత్రి పయ్యావుల. ఈ సెషన్లో సభ ముందుకు కీలక బిల్లులు రానున్నాయి. ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక చట్టం 2024 తెచ్చే అవకాశం ఉంది. పాత చట్టాన్ని రద్దు చేయనున్నారు. దేవాలయాల పాలకమండలిలో మరో ఇద్దరికి అవకాశం కల్పిస్తూ సవరణ బిల్లు ప్రవేశపెట్టే అవకాశం గత ప్రభుత్వ జ్యుడీషియల్ కమిషన్ రద్దు చేస్తూ బిల్లు జ్యుడీషియల్ అధికారుల రిటైర్మెంట్ వయసు 61ఏళ్లకు పెంపు గత సర్కారు తెచ్చిన ప్రభుత్వ మద్యం దుకాణాలు రద్దు చేస్తూ బిల్లు.

# మళ్లీ బీఆర్ఎస్ గూటికి ఈటెల?

**జయభేరి, కరీంనగర్, నవంబర్ 11:**

రాజకీయాల్లో శాశ్వత మిత్రులు.. శాశ్వత శత్రువులు ఉండరు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరు, ఎప్పుడు, ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి. నేతల మాటలు కేవలం పార్టీల వరకే.. తెర వెనుక అంతా మామూలే.తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ కొత్త వార్త ఒకటి హల్‌చల్ చేస్తోంది. దాని సారాంశం ఏంటంటే.. కేటీఆర్ ఒకవేళ అరెస్ట్ అయితే.. ఈటెల పాత గూటికి చేరుకోవడం ఖాయమనే చర్చ జరుగుతోంది. అదెలా సాధ్యమంటారా? అందులోకి వచ్చేద్దాం.ఎంపీ ఈటెల రాజేందర్ గురించి చెప్పనక్కర్లేదు. సీనియర్ రాజకీయ నేతల్లో

...మిగతాది 2 లో



# ఉల్లి.. లొల్లి...



**జయభేరి, ముంబై, నవంబర్ 11:**

కొంత కాలంగా నిత్యవసర ధరలు కొండెక్కి కూర్చున్నాయి. అసలే అత్తెసరు ఆదాయంతో ఈసురోమంటూ కుటుంబాన్ని ఈదే సామాన్యుడు ఈ పెరిగిన ధరలతో బెంబేలెత్తిపోతున్నాడు. బియ్యం, పప్పు, ఉప్పుల ధరలు అందనంత ఎత్తులో ఉన్నాయి. దీనికి తోడు నిన్నమొన్నటి వరకు కురిసిన వర్షాలకు పంటలు కూడా వరునుడు ఎత్తుకుపోయాడు. దీంతో నిత్యవసర సరుకుల ధరలు మరింత పైపైకి ఎగబాకుతున్నాయి. ఓ పక్క పెరిగిన ధరలతో అల్లాడిపోతుంటే.. మరోవైపు టమాట, ఉల్లి ధరలు కూడా ఠారెత్తిస్తున్నాయి. వారం క్రితం కాస్త పర్లేదు అనేంతగా రూ. వందకు 4 కేజీల వరకు విక్రయించిన వ్యాపారులు హఠాత్తుగా ధరలు పెంచేశారు. కేవలం వారం రోజుల్లోనే రెండు సార్లు ధరలు పైకెగబాకాయి.తెలుగు రాష్ట్రాల్లోనే కాదు..దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఇదే తంతు కనిపిస్తోంది. నిన్న మొన్నటి వరకు హోల్ సేల్ మార్కెట్లలో రూ.40 నుంచి 60 వరకు పలికిన కిలో ఉల్లిపాయల ధర ఇప్పుడు రూ.70 నుంచి 80కి చేరింది. సోమవారం కొన్ని ప్రాంతాల్లో రూ.80 కంటే అధిక ధర పలికడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ బడ్జెట్లు తల్లకిందులై వినియోగదారులు అల్లాడిపోతున్నారు. ఇక వ్యాపారులు మాత్రం ద్రవ్యోల్బణంతోపాటు ఉల్లి కొనుగోలు ధరలు పెరగడమే ఇందుకు కారణమని చెప్తున్నారు.మండీల్లో కిలో ఉల్లి ధర రూ.60 నుంచి రూ.70కి పెరిగిందని, అమ్మకాలపై ప్రభావం చూపుతుండటం వల్లనే విక్రయాలు తగ్గాయని అంటున్నారు. అయినప్పటికీ ఉల్లిపాయలను జనం కొంటూనే ఉన్నారని ఢిల్లీ మార్కెట్‌లోని ఓ వ్యాపారి తెలిపారు. అదుపు లేకుండా పెరిగిపోతున్న ధరలపై వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉల్లితోపాటు వెల్లుల్లి, టమాట ధరలు కూడా రెట్టింపు కావడంతో కొనుగోలుదారులు వాపోతున్నారు. పెరిగిపోతున్న ధరలకు ప్రభుత్వం కళ్లెం వేసి తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

**జయభేరి,**

# రేవంత్‌కు సవాల్ విసరబోతున్న కేసీఆర్

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 11:**

కేసీఆర్ కార్యకర్తలతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే తాను ఫీల్డులోకి వస్తున్నట్లు కేసీఆర్ చెప్పారు. భూపాలపల్లిలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడని, ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు తప్పకుండా వస్తానని వారికి హామీ ఇచ్చారు.చాలా కాలం తరువాత కేసీఆర్ ఫొటో పేపర్లలో కనిపించింది. కేసీఆర్ మాటలు మీడియాలో వినిపించాయి. కేసీఆర్ వ్యాఖ్యలు పేపర్లలో ప్రచురితమయ్యాయి. కొన్ని నెలల తరువాత కేసీఆర్ కార్యకర్తలతో మాట్లాడుతున్నట్లు వీడియోలు, ఫొటోలు బయటకు రావడంతో ఆయన అభిమానుల్లో సంతోషం కనిపించింది. నిన్న పాలకుర్తి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కేసీఆర్ భేటీ అయ్యారు. అయితే.. ఒకప్పుడు సింహంలా మీడియా ముందుకు వచ్చి మాట్లాడే కేసీఆర్‌ను నిన్న చాటుమాటుగా వీడియో తీస్తూ పోస్ట్ చేశారు. అయితే.. ఎవరో ఓ కార్యకర్త చాటుమాటుగా ఈ వీడియో తీసి పోస్ట్ చేసినట్లుగా కనిపించింది.కేసీఆర్ కార్యకర్తలతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే తాను ఫీల్డులోకి వస్తున్నట్లు కేసీఆర్ చెప్పారు. భూపాలపల్లిలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడని, ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు తప్పకుండా వస్తానని వారికి హామీ ఇచ్చారు. అంతేకాకుండా.. కూల్చేందుకే ప్రజలు కాంగ్రెస్ అధికారాన్ని ఇచ్చారా

...మిగతాది 2 లో



▶▶ మొదటిపేజీ తరువాయి

## ఉద్యోగాలను భర్తీ చేశాం

అత్యంత సంతృప్తిని కలిగించిన సందర్భం. ఇప్పుడు ఉద్యోగాలకు ఎంపికైన యువతీ యువకులు గ్రామాల్లో విద్యార్థులు, నిరుద్యోగులతో మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా ప్రోత్సహించాలి. గంజాయి, డ్రగ్స్ రాష్ట్రంలోకి రాకుండా ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉంది. గృహ ప్రవేశాల్లాంటి శుభ సందర్భాల్లో మత్తు పదార్థాలు తీసుకుని బుకాయించే సంస్కృతి రానీయొద్దు. 10 నెలల్లో 18 వేల కోట్ల రూపాయలతో 22 లక్షలకు పైగా రైతులకు రుణమాఫీ చేశాం. బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల 1.05 లక్షల మంది మహిళలు ప్రయోజనం పొందారు. నష్టాల్లో కూరుకుపోయిన ఆర్టీసీ ఇప్పుడు లాభాల బాటలో పయనిస్తోంది. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకుంటున్న 49.90 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చాం. ఆడబిడ్డలకు రూ. 500 కే వంటగ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందుకోగలుగుతున్నారు. సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న 21 వేల మంది టీచర్లకు పదోన్నతులు, 35 వేల మంది టీచర్ల బదిలీలు చేశాం. ఎన్ని అడ్డంకులు సృష్టించినా 563 పోస్టులకు గ్రూప్ I పరీక్షలు నిర్వహించాం. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా ఇలాంటివెన్నో చేశామని ముఖ్యమంత్రి వివరించారు.

## కలెక్టర్ పై దాడి

మూడు వాహనాలు ధ్వంసం అయ్యాయి.ఈ క్రమంలో కలెక్టర్, అధికారులు రైతులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అయినా వినకుండా కొందరు స్థానికులు అధికారులపై దాడికి పాల్పడ్డారు. ఓ అధికారిని కర్రలతో కొట్టారు. కలెక్టర్ పైనా ఓ మహిళ చేయి చేసుకోవటంతో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు అప్రమత్తమై రైతులను అదుపుచేసే ప్రయత్నం చేశారు. గ్రామంకు భారీగా పోలీసు బలగాలు చేరుకొని రైతులను అడ్డుకున్నారు. రేవంత్ పై ఆగ్రహం.. స్థానిక రైతులు కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అధికారుల వాహనాలపై రాళ్లు, కర్రలతో దాడి చేశారు. దీంతో పోలీసులు అప్రమత్తమై ఆందోళనకారులను అడ్డుకున్నారు. ఈ ఘటనపై మాజీమంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు.ఫార్మా సంస్థ ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ కోసం.. దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన రైతులతో ప్రభుత్వం కొద్దికాలంగా సంప్రదింపులు జరుపుతోంది. ఫార్మా సంస్థ ఏర్పాటును రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఫార్మా పరిశ్రమ ఏర్పాటు కోసం అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని దుద్యాల శివారులో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కొడంగల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగనాయక్, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ వెళ్లారు. దుద్యాల శివారులో ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేస్తే.. రైతులు మాత్రం లగచర్లలోనే ఉండిపోయారు.దీంతో కలెక్టర్, అధికారులు రైతులు ఉన్న ప్రాంతానికి వెళ్లారు. కలెక్టర్, అధికారుల వాహనాలు గ్రామం వద్దకు చేరుకోగానే రైతులు ఒక్కసారిగా రాళ్లు, కర్రలతో దాడికి దిగారు. ఈ రాళ్లదాడిలో మూడు వాహనాలు ధ్వంసం అయ్యాయి. కలెక్టర్, అధికారులు రైతులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. వినకుండా కొందరు అధికారులపై దాడికి పాల్పడ్డారు. ఓ అధికారిని కర్రలతో కొట్టారు. కలెక్టర్ పైనా ఓ మహిళ చేయి చేసుకుంది. దీంతో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు అప్రమత్తమై రైతులను అదుపుచేసే ప్రయత్నం చేశారు.ఘటనపై మాజీమంత్రి, బీఆర్ఎస్ ముఖ్యనేత హరీష్‌రావు స్పందించారు. సీఎం రేవంత్‌పై విమర్శలు గుప్పించారు. 'గరీబి హటావో అని ఇందిరా గాంధీ పిలుపునిస్తే.. ఫార్మా సిటీ పేరుతో పచ్చని పంట పొలాల నుండి కిసాన్ హటావో అని పిలుపునిస్తున్నడు రేవంత్ రెడ్డి. రేవంత్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా తయారైంది. ఆ రాయి ఈరోజు ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన వికారాబాద్ రైతన్నల నెత్తిన పడింది' అని హరీష్‌రావు విమర్శించారు.రేవంత్ మీద ఉన్న కోపాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారుల మీద చూపుతున్నారు. రేవంత్ చేస్తున్న అసమర్థ పాలనకు ఐఏఎస్‌లు, ప్రభుత్వ అధికారులు ప్రజాగ్రహానికి గురవుతున్నారు. ఫార్మా సిటీ కోసం కెసీఆర్ హైద్రాబాద్‌కు దగ్గరగా, కాలుష్యం లేకుండా, జీరో వ్యర్థాలతో 15 వేల ఎకరాలు సేకరించి సిద్ధం చేసిండు. పర్యావరణం, అటవీ సహా అన్ని రకాల అనుమతులు వచ్చిన దాన్ని పక్కన బెట్టి పచ్చటి పొలాల్లో ఫార్మా చిచ్చు బెడుతున్నడు' అని హరీష్‌రావు వ్యాఖ్యానించారు. 'జహీరాబాద్ న్యాల్కల్ మండలంలోనూ దాదాపు ఇదే పరిస్థితి. ఫార్మసిటీ కోసం సేకరించిన భూమిని తన రియల్ ఎస్టేట్ దందా కోసం వినియోగించే కుట్రతో ఈ సమస్య మొదలైంది. నీ మీద, నీ పాలన మీద తిరగబడని వర్గం ఏదైనా ఉందా రేవంత్ రెడ్డి? ఇప్పటికైనా పిచ్చి పనులు మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని, పచ్చని పొలాల్లో ఫార్మా కంపెనీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం' అని హరీష్‌ట్వీట్ చేశారు.

## 2.94 లక్షల కోట్లతో బడ్జెట్

కేటాయింపులు ఇలా..

రూ.2,94,427 కోట్లతో ఏపీ వార్షిక బడ్జెట్
రెవెన్యూ వ్యయం అంచనా రూ.2.35 లక్షల కోట్లు
మూలధన వ్యయం అంచనా రూ.32,712 కోట్లు
రెవెన్యూ లోటు - రూ.34,743 కోట్లు
ద్రవ్యలోటు రూ.68,743 కోట్లు
GSDPలో రెవెన్యూ లోటు అంచనా 4.19 శాతం
పరిశ్రమలు, వాణిజ్యం రూ.3,127 కోట్లు
నీటిపారుదల రూ.16,705 కోట్లు
గృహనిర్మాణం రూ.4012 కోట్లు
పురపాలక, పట్టణాభివృద్ధి రూ.11,490 కోట్లు
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రూ.16739 కోట్లు
ఆరోగ్యం రూ.18,421 కోట్లు
ఉన్నత విద్య రూ.2326 కోట్లు
ఎస్సీ సంక్షేమం రూ.18,497 కోట్లు
ఎస్టీ సంక్షేమం రూ.7,557
బీసీ సంక్షేమం రూ.39,007 కోట్లు
అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం రూ.4,376 కోట్లు
వ్యవసాయ, అనుబంధ రంగాలు రూ.11,855 కోట్లు
మహిళా, శిశు సంక్షేమం రూ.4285 కోట్లు
స్కిల్ డెవలప్‌మెంట్ రూ.1215 కోట్లు
పాఠశాల విద్య శాఖకు రూ.29,909 కోట్లు
ఇంధన శాఖ రూ.8,207 కోట్లు

బీసీ సంక్షేమం, విద్యకు ప్రాధాన్యం

సోమవారం అసెంబ్లీలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తన తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ప్రభుత్వం వచ్చి ఆరునెలలు పూర్తి కావడంతో.. మరో ఆరునెలలకు మాత్రమే దీన్ని ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వ పాలనలో అన్ని రంగాల్లో విధ్వంసం జరిగిందన్న మంత్రి పయ్యావుల, రాష్ట్ర పునర్నిర్మాణమే అజెండాగా రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టినట్టు చెప్పుకొచ్చారు.20192024 మధ్య కాలాన్ని చీకటి దశగా తన ప్రసంగంలో ప్రస్తావించారు విత్త మంత్రి. ప్రజావేదికను కూల్చివేత నుంచి విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను రద్దు, మూడు రాజధానుల నమూనాతో ప్రజలను అయోమయానికి గురి చేసిందన్నారు. దీని ఫలితంగా రాష్ట్రాభివృద్ధికి దోహదపడే పరిశ్రమలు రాష్ట్రం నుంచి వెళ్ళిపోవడంతో ఆర్థిక స్థితి విచ్ఛిన్నమైందన్నారు.కేశవ్ బడ్జెట్‌లో రెండు రంగాలకు ప్రయార్టీ ఇచ్చారు. వాటిలో బీసీ సంక్షేమం (39,007 కోట్ల రూపాయలు) ఒకటైతే.. మరొకటి పాఠశాల విద్య(29,909 కోట్ల రూపాయలు)కు అధిక ప్రాధ్యాన్యత ఇచ్చారు. ఉపాధ్యాయులు బోధనపై మరింత దృష్టి పెట్టేందుకు వీలుగా అనవసరమైన యాప్‌లను తొలగించినట్టు చెప్పుకొచ్చారు. తద్వారా ఉపాధ్యాయులపై యాప్ భారాన్ని తగ్గించారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి, విద్యా వ్యవస్థలో యువ ఉపాధ్యాయుల నూతన శక్తిని నింపేందుకు 16,347 పోస్టులను భర్తీకి మెగా డీఎస్సీ నియామకాన్ని ప్రకటించడం జరిగిందన్నారు.కళాశాలల నుంచి ధృవ పత్రాలు పొందేందుకు విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు మెట్రిక్ అనంతర ఉపకార వేతనాల నిధులను ప్రభుత్వం నేరుగా కళాశాలల ఖాతాలలోకి జమ చేయనుంది. గత ప్రభుత్వం మిగిల్చిన పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను దశల వారీగా విడుదల చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.ప్రభుత్వం 192 నైపుణ్య కేంద్రాలు, నైపుణ్య కళాశాలల్లో మౌలిక వనరులను బలోపేతంపై దృష్టి సారించింది. ప్రాధాన్య రంగాలలో విదేశీ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా నైపుణ్యాభివృద్ధి శాఖకు 1,215 కోట్ల రూపాయల కేటాయించింది. మూడో ప్రయార్టీగా పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధికి 16 వేల 739 కోట్ల రూపాయలు కేటాయించింది ప్రభుత్వం.

# రాజకీయాలపై జనసేనాని పట్టు

ఒకటి మాత్రం నిజం.. ఏపీ పాలిటిక్స్ ను దగ్గర నుంచి పరిశీలించిన వారికి ఇప్పుడు ఒక విషయం స్పష్టంగా తెలుస్తుంది. అదే జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఉంటేనే పాలిటిక్స్ ఉంటాయి. లేదంటే లేదు అన్నట్లుగా ఏపీ రాజకీయాలు నడుస్తున్నాయి. ఇటు అధికార పక్షం గాని, అటు విపక్షం గాని పవన్ నామస్మరణ లేకుండా మాత్రం పూట గడవటం లేదు.




**జయభేరి, విజయవాడ, నవంబర్ 11:** పవన్ కల్యాణ్ ఇప్పుడు ఏపీ పాలిటిక్స్ లో నెంబర్ వన్‌గా నిలిచారంటే వినేవాళ్లకు అతిశయోక్తి అనిపించొచ్చు గాని.. ఆయన చేతుల మీదుగానే రాజకీయాలు నడుస్తున్నాయన్నది వాస్తవం. ఆయనతో గొడవలు పెట్టుకుంటే లాస్ అయ్యేది తమదేనన్న భావన మిగిలిన రాజకీయ పార్టీల నేతలకు బలంగా పడిపోయింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ మళ్లీ ఎన్నికలకు ముందు తరహా రాజకీయాలను ప్రారంభించినట్లే కనపడుతుంది. ఫుల్లు ఎఫెన్స్ లో కనపడుతున్నారు. నిన్నటి వరకూ తన పని ఏదో తాను చూసుకుంటూ పవన్ కల్యాణ్ పెద్దగా బయటకు కనిపించలేదు. ఆయన తనకు కేటాయించిన శాఖలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీశాఖలను ఆయన పూర్తిగా అధ్యయనం చేశారు. అధికారులతో సమీక్షలు, ఉత్తర్వులకే పరిమితమైన పవన్ కల్యాణ్ నేడు గ్రౌండ్ లోకి ఎంటర్ అయ్యారు. వచ్చీ రావడంతోనే ఇటు కూటమి ప్రభుత్వంపైనా, అటు విపక్షంపైనా విరుచుకుపడుతూ వెళ్లడం దేనికి సంకేతం అన్న చర్చ జరుగుతుంది.ఏడాది క్రితం వరకూ పవన్ కల్యాణ్ ను ఎవరూ పెద్దగా కేర్ చేసే వారు కాదు. వైసీపీ అప్పట్లో అధికారంలో ఉన్నప్పుడు పవన్ పై ఘటు విమర్శలు చేసేది. వ్యక్తిగత విమర్శలకు కూడా దిగేది. కానీ పవన్ నుంచి మౌనమే సమాధానమయ్యేది. ఇటు టీడీపీ నుంచి కూడా కొందరు నేతలు అడిగిన సీట్లు ఎందుకిస్తాం? బలహీనమైన పార్టీకి అన్ని స్థానాలు అవసరమా? అని వెటకారం చేసిన వాళ్లు కూడా లేకపోలేదు. అన్నింటినీ సహించిన, ఓర్పు వహించిన పవన్ కల్యాణ్

**ఏడాది క్రితం వరకూ పవన్ కల్యాణ్ ను ఎవరూ పెద్దగా కేర్ చేసే వారు కాదు. వైసీపీ అప్పట్లో అధికారంలో ఉన్నప్పుడు పవన్ పై ఘటు విమర్శలు చేసేది. వ్యక్తిగత విమర్శలకు కూడా దిగేది. కానీ పవన్ నుంచి మౌనమే సమాధానమయ్యేది. ఇటు టీడీపీ నుంచి కూడా కొందరు నేతలు అడిగిన సీట్లు ఎందుకిస్తాం? బలహీనమైన పార్టీకి అన్ని స్థానాలు అవసరమా? అని వెటకారం చేసిన వాళ్లు కూడా లేకపోలేదు. అన్నింటినీ సహించిన, ఓర్పు వహించిన పవన్ కల్యాణ్ సమయం కోసం వేచిచూశారు. అదే టీడీపీకి తన అవసరమేంటో చెప్పకనే తెలియజెప్పారు. రాజమండ్రి జైలు ఆవరణ బయట నుంచే పొత్తు ప్రకటన చేసి సంచలనం సృష్టించారు.**

సమయం కోసం వేచిచూశారు. అదే టీడీపీకి తన అవసరమేంటో చెప్పకనే తెలియజెప్పారు. రాజమండ్రి జైలు ఆవరణ బయట నుంచే పొత్తు ప్రకటన చేసి సంచలనం సృష్టించారు.

ఇప్పుడు పవన్ కల్యాణ్ ను తక్కువగా చూసిన పార్టీలు కూడా ఆయనను పొలిటికల్ గాడ్ చూడటం ప్రారంభమయింది. 2019 ఎన్నికల్లో ఒక్క సీటుతో సరిపెట్టుకుని, రెండు స్థానాలలో పోటీ చేసి ఓడిపోయిన పవన్ కల్యాణ్ అదే 2024 ఎన్నికలకు వచ్చేసరికి సీన్ మొత్తం మార్చేశారు. 21 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసి హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించారు. దీంతో పవన్ ఇమేజ్ అమాంతం పెరిగిపోయింది. పవన్ లేనిదే గెలుపు లేదన్నది మొన్నటి ఎన్నికల్లో స్పష్టంగా తెలిసింది. దీంతో పవన్ కల్యాణ్ తోడు ఉంటే చాలు అన్న సీన్ ను రాజకీయాల్లో క్రియేట్ చేయగలిగారు. దీంతో పవన్ కు పాలిటిక్స్ లో ప్రాధాన్యత పెరిగింది.ఇక పిఠాపురం నియోజకవర్గం పర్యటన తర్వా పల్నాడు ప్రాంతానికి పవన్ కల్యాణ్ చేరుకున్నారు. అక్కడ వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు సంబంధించిన సరస్వతీ పవర్ భూములను సందర్శించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడారు. అన్యాక్రాంతమైన భూముల విషయాలను పవన్ ప్రస్తావించారు. పేదల భూములను జగన్ బలంవంతంగా సొంతం చేసుకున్నారంటూ మండిపడ్డారు. జగన్ సీఎం అయిన తర్వాత ఈ కంపెనీకి భూముల లీజును యాభై ఏళ్ల పాటు పొడిగించుకున్నారన్నారు. కోడెల శివప్రసాద్ ను ఫర్నిచర్ కోసం వేధించి నాటి ప్రభుత్వం చంపేసిందంటూ పల్నాడు పర్యటనలో వ్యాఖ్యానించారు. భూములు లాక్కున్న వారికి సరస్వతీ పవర్స్ లో ఉద్యోగాలు ఇవ్వాల్సిందేనంటూ రైతుల వద్ద ఆయన డిమాండ్ చేశారు. డిప్యూటీ చీఫ్ మినిస్టర్ గా ఉన్న పవన్ కల్యాణ్ ఇలా ఆవేశంగా మాట్లాడటం.. తన, తరతమ బేధల్లేకుండా మాట్లాడుతుండటం రాజకీయంగా చర్చకు దారితీసింది. అసలు పవన్ కల్యాణ్ మనస్సులో ఏముందన్నది ఎవరికీ అర్థం కావడం లేదు.ఢిల్లీ నుంచి ఏదైనా సిగ్నల్స్ అందాయా? అన్న చర్చకూడా ఏపీ పాలిటిక్స్ లో జరుగుతుంది. పవన్ కల్యాణ్ ఇన్నాళ్లు మౌనంగా ఉండి, చంద్రబాబు నాయుడుపై ప్రశంసలు కురిపించి కొంచెం ఇమేజ్ తగ్గడంతో తిరిగి దానిని పొందేందుకు ప్రయత్నిస్తున్నారా? అన్న అనుమానం కూడా లేకపోలేదు. పవన్ కల్యాణ్ కు కోపమొచ్చినా, ఒక మాట అనినా ఆయనను బుజ్జగించేందుకే అధికార పార్టీ తంటాలు పడుతుంది. ఆయన ఆవేశంతో అన్న మాటలుగా భావించినప్పటికీ, ఆయనను సర్దుబాటు చేసే ప్రయత్నాలను ఎప్పటికప్పుడు చేస్తుంది. అందుకే నలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు సయితం పవన్ కు ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారు. పవన్ వ్యాఖ్యలను పెద్దగా సీరియస్ గా తీసుకోకుండా ఆయనను పిలిపించుకుని వివరణ ఇస్తున్నారంటే పవన్ కు ఏ రేంజ్ లో ప్రాముఖ్యత పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. 2029 ఎన్నికల్లో తిరిగి కలసి పోటీ చేయాలన్న ఉద్దేశ్యం బలంగా ఉండటంతోనే పవన్ కు అంత ప్రాధాన్యత దక్కుతుంది. ఆయన వెనక ఉన్న ఫ్యాన్స్, కాపు సామాజికవర్గం బలం ఆయనకు మరింతగా బలవంతుడిని చేస్తుందనే చెప్పాలి.

## రేవంత్‌కు సవాల్ విసరబోతున్న కేసీఆర్


అని నిలదీశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఈ టైమ్ పాస్ ముచ్చట్లు ఏందని నిలదీశారు. బీఆర్ఎస్ కార్యకర్తలెవరూ కేసులకు భయపడవద్దని, జైళ్లకూ బెదరవద్దని పిలుపునిచ్చారు. లోపలేస్తాం.. కూలగొడతాం.. ప్రభుత్వంలో వారు మాట్లాడే మాటలు ఇవేనా అని ప్రశ్నించారు. 'మేం తిట్టలేమా.. మేం తిట్టడం స్టార్ట్ చేస్తే ఈ రోజు మొదలు పెడితే రేపటివరకూ తిట్టగలం' అని హెచ్చరించారు. అయితే.. ప్రజల్లోకి వస్తానని కేసీఆర్ చెప్పడంతో ఇక బీఆర్ఎస్ ఫ్యామిలీలో ఒక్కసారిగా ఆనందం వెల్లివిరిసింది. మరోవైపు.. కేసీఆర్ వ్యాఖ్యల వెనుక ఉన్న మర్మం కూడా వేరే అన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే రేవంత్ తన దూకుడును పెంచారు. రోజురోజుకూ పెంచుతూనే ఉన్నారు. అటు కేటీఆర్‌ను సైతం అరెస్టు చేస్తారన్న ప్రచారం మరింత జోరందుకుంది. మరోవైపు రేవంత్ దూకుడు ముందు కేటీఆర్, హరీశ్ ఏమాత్రం ప్రభావం చూపలేకపోతున్నారని టాక్ ఉంది. కేటీఆర్ రేవంత్ రెడ్డికి తగిన స్థాయిలో కౌంటర్ ఇవ్వడంలో ఫెయిల్ అయ్యారనే టాక్ ఉంది. ఈ క్రమంలో కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తారా లేదా అన్న ఆసక్తి కూడా నెలకొంది. ఒకవేళ కేటీఆర్‌ను అరెస్ట్ చేసే అవకాశాలు ఉండడంతోనే కేసీఆర్ ప్రజల్లోకి వస్తున్నారా అన్న అభిప్రాయాలూ వ్యక్తం అవుతున్నాయి.చాలా సందర్భాల్లో కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాళ్లు విసిరారు. అసెంబ్లీకి రావాలని తొడగొట్టారు. కానీ.. కేసీఆర్ మాత్రం ఏనాడూ అసెంబ్లీకి వచ్చిందిలేదు. దాంతో బీఆర్ఎస్ రేవంత్‌తో పోటీపడలేకపోయిందన్న వాదనలూ వినిపించాయి. అయితే.. రేవంత్‌కు ఇక నుంచి అలాంటి అవకాశం ఇవ్వొద్దనే కేసీఆర్ ఈ నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది. మరోవైపు.. శీతాకాల అసెంబ్లీ సమావేశాలకు ఆయన హాజరయ్యే అవకాశాలు సైతం ఉన్నట్లుగా ప్రచారం వినిపిస్తోంది. ఇప్పటి వరకు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కేటీఆర్ కన్నా హరీశ్ రావే యాక్టివ్‌లో ఉన్నారు. అయితే.. ఇన్ని రోజులు కేటీఆర్‌కు చాన్స్ ఇవ్వడానికే కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు పరిమితం అయ్యారని, ఇప్పుడు బయటకు రావాల్సిన పరిస్థితి వచ్చిందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నారు. సంక్రాంతి తరువాత కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## మళ్లీ బీఆర్ఎస్ గూటికి ఈటెల?

ఆయన ఒకరు. ఏ విషయానైనా ముక్కుసాటిగా మాట్లాడేతత్వం ఆయనది. బీజేపీ ఎంపీ అయిన తర్వాత ఆయన పెద్దగా కనిపించలేదు.. మాటలూ వినిపించలేదు.ఒకానొక దశలో తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి వస్తుందని ఆయనకు వస్తుందని చాలా మంది భావించారు. కాకపోతే పార్టీ హైకమాండ్ నేతల కదలికలను క్షుణ్ణంగా గమనిస్తోందట. సింపుల్‌గా చెప్పాలంటే తెలంగాణలో బీజేపీని బలహీన పరిచేందుకు కుట్ర జరుగుతోందనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఆ పార్టీ నుంచి ఓ ఫీలర్ బయటకు వచ్చింది. కొద్దిరోజులుగా బీఆర్ఎస్ నేతలతో ఎంపీ టచ్‌లోకి వెళ్లారన్నది అసలు సారాంశం. ఈ క్రమంలో పార్టీ ఆయన్ని పక్కనపెట్టిందని అంటున్నారు. పాదయాత్ర సందర్భంగా నకిలీ బీజేపీ నేతలు అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు ముఖ్యమంత్రి. గంగా, సబర్మతి నదులను వేల కోట్ల రూపాయలతో ప్రధాని మోదీ సుందరీకరణ చేస్తున్నారని అన్నారు. మూసీ పునరుజ్జీవం చేయవద్దా అంటూ ప్రస్తావించారు. ఈటెలను ఉద్దేశించే ఆ వ్యాఖ్యలు చేశారంటూ పొలిటికల్ సర్కిల్స్‌లో గుసగుసలు మొదలయ్యాయి.రేపో మాపో ఈటెల కారు ఎక్కబోతున్నారంటూ గులాబీ శ్రేణులు చర్చించుకుంటున్నారు. ఏదైనా కేసుల్లో కేటీఆర్‌ని పోలీసులు అరెస్ట్ చేస్తే, దాన్ని భర్తీ చేసేందుకు ఆయన కారు ఎక్కడం ఖాయమని అంటున్నారు. ఈటెల పైకి పార్టీ మారినట్టు కనిపించినా, ఆయనను బీజేపీలోకి కేసీఆర్ పంపించారని అంటున్నారు. మరి ఇందులో నిజమెంతో తెలియాలంటే కొద్దిరోజులు వెయిట్ చేయక తప్పదు. మొత్తానికి ఈటెలపై వస్తున్న ఈ పుకార్లు ఫుల్‌స్టాప్ ఎప్పుడు పడుతుందో చూడాలి.

## చిన్న పత్రికల ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టాలి

- ఎన్. యు. జె. జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని
- తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ కామారెడ్డి జిల్లా కమిటీ ఎన్నిక
- తెలంగాణ మీడియా పాలసీ ప్రకటించాలి
- తెలంగాణ ప్రెస్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- జర్నలిస్టుల సంక్షేమ పథకాలు ప్రభుత్వమే ప్రత్యక్షంగా ఇవ్వాలి




**జయభేరి, కామారెడ్డి, నవంబర్ 11:** రాష్ట్రావిర్భావం కోసం అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన చిన్న పత్రికలు (స్థానిక పత్రికల) సమస్యల పై ప్రభుత్వం వెంటనే స్పందించి గత ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టి ఋణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలని జాతీయ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్. యు. జె. (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ కామారెడ్డి జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్రం ప్రధాన కార్యదర్శి శ్రీ తోకల అనిల్ కుమార్ అధ్యకతన సోమవారం రోజున జిల్లా కేంద్రంలో జరిగినది. ఈ కార్యక్రమానికి ఎన్. యు. జె. జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడడం లోనూ అలాగే ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకురావడమే కాకుండా వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తున్న చిన్న పత్రికల పరిస్థితి చాలా దయనీయంగా ఉందన్నారు. గత ప్రభుత్వం ఎన్నో ప్రమాణాలు చేసినప్పటికీ ఒక్కటి అమలుకు నోచు కోలేదని వందలాది చిన్న పత్రికలు ఎమ్పానెల్మెంట్ లేక ప్రభుత్వ ప్రకటనలు రాకపోవడంతో ఆయా పత్రికల యాజమాన్యాలు దుర్భర పరిస్థితి ఎదుర్కొంటున్నాయని వీటి గురించి అన్నీ విషయాలు స్పష్టంగా తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే వీటిని ఆదుకొని తెలంగాణ అస్తిత్వాన్ని నిలబెట్టాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే పట్టించుకుని, ఆర్థిక సహాయ ప్యాకేజీలను ప్రకటించాలని ఆయన కోరారు. అలాగే తెలంగాణ మీడియా పాలిసినీ ప్రకటిండం, తెలంగాణ ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఇంకా, తెలంగాణ భూమి పుత్రులైన పాత్రికేయులకు మాత్రమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు తమ జీవితాన్ని పత్రికా రంగానికి అంకితం చేసి, ప్రజల గొంతుకగా నిలుస్తున్నారన్నారు. అలాగే జర్నలిస్టు స్కీమ్ లలో యూనియన్ల పాత్రను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టి. ఎస్. జె. యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ తోకల అనిల్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న యూనియన్లు జర్నలిస్టు ల సంక్షేమం కోసం కాకుండా తమ వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితమయ్యాని అలా కాకుండా తాము ఒక ప్రత్యామ్నాయ జర్నలిస్టు ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చూట్టామని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బాపిరెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. కామారెడ్డి జిల్లా కమిటీ : జిల్లా అధ్యక్షుడిగా బోకల వేణు, ఉపాధ్యక్షులుగా నిస్సి సామ్ సన్ , కుంటోళ్ల యాదయ్య, సాయిబాబా, ప్రధాన కార్యదర్శిగా రావులపల్లి మధు, సంయుక్త కార్యదర్శిగా బాలవంతుల శ్రావణ్ , కోశాధికారి గా సాంకే నారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా కాంబ్లే బాలాజీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎం. డి. ఇలియాస్, సంయుక్త కార్యదర్శిగా సీనియర్ పాత్రికేయులు కౌసర్ అలీ ఎన్నికయ్యారు.

# మాదకద్రవ్యాల ఉచ్చులో పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకండి

- పరవాడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గొన్న కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై సదస్సు
- సంకల్పం కార్యక్రమంలో అతిధిలుగా పరవాడ పోలీస్ స్టేషన్ ఉన్నతధికారులు




**జయభేరి, పరవాడ:**

స్థానిక గొన్న కళాశాలలో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల సేకరణ,స్వీకరణ సమస్య పై విద్యార్థులుతో అవగహన సధస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ చంద్రశేఖర్ మరియు డిఎస్పి సత్యనారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మాదక ద్రవ్యల వాడకం అనేది ఒక పెద్ద సమస్యగా మారిందని వీటిని నిర్మూలించుటకై పోలీస్ శాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది అని అన్నారు.మారకద్రవ్యాల వినియోగం అనేది దేశంలోని సామాజిక నిర్మాణాన్ని ప్రతికూలంగా



ప్రభావితం చేస్తోందని ఏదైనా పదార్థంపై ఆధారపడటం అనేది వ్యక్తి యొక్క ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాకుండా వారి కుటుంబాలు మరియు మొత్తం సమాజాన్ని కూడా దెబ్బతీస్తుందని అన్నారు. వివిధ సైకోయాక్టివ్ పదార్థాల రెగ్యులర్ వినియోగం వ్యక్తి యొక్క జీవిత నాశనానికై దారితీస్తుంది అని తెలిపారు. ఈ పదార్థాల స్వీకరణ నరాలమానసిక రుగ్మతలు, హృదయ సంబంధ వ్యాధులు, అలాగే ప్రమాదాలు, ఆత్మహత్యలు మరియు హింసకు దారితీయవచ్చు. కాబట్టి, పదార్థ వినియోగం మరియు ఆధారపడటాన్ని మానసికసామాజికవైద్య సమస్యగా చూడాలి అని తెలిపారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల స్వీకరణ ఉచ్చులో పడి తమ బంగారు జీవితాన్నే మరియు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదు అని తెలిపారు. విద్యార్థులందరి చేత తము మరకద్రవ్యలు తీసుకోమని.. తీసుకోకుండా ఉండేలా వారి కుటుంబ సభ్యుల్ని స్నేహితులను మరియు మైనర్ బాలిక బాలికలను ప్రేరేపిస్తామని వారిచే ప్రమాణ స్వీకారం చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో గొన్న కళాశాల సెక్రెటరీ గొన్న హెమ్ చంద్ నాయుడు స్థానిక సీఐ చంద్రశేఖర్ మరియు డిఎస్పి సత్యనారాయణని సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## రంగాలలో ప్రతిభను ప్రదర్శించుటకు అవకాశం

- నూతన నృత్య మందిరంను ప్రారభించిన సంస్కృతి గ్లోబల్ స్కూల్ యాజమాన్యం

**జయభేరి, పరవాడ:**

స్థానిక సంస్కృతి గ్లోబల్ స్కూల్ నందు సోమవారం నాడు నృత్య విద్యార్థుల సర్వతో ముఖాభిరుద్ధి కి అవసరమైన ఆధునతన నృత్య మందిరంను సంస్కృతి నాట్య కళా వేదిక పేరుతో ప్రముఖ నృత్య దర్శకులు దురదర్శన్ కళాకారులూ హేమసాయి చేతులు మీదగా ప్రారభించారు. ఈ సందర్బంగా పాఠశాల డైరెక్టర్ పి. ఉదయ నాగశ్రీ మాట్లాడుతూ కళత్మక మైన నృత్యం వ్యక్తిని పరిపూర్ణడు చేయుటకు దోహద పడుతుంది అని చెప్పారు. అలాగే ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి తన ఉపన్యాసంలో విద్యార్థులు అన్ని రంగాలలో తమ ప్రతిభను ప్రదర్శించుటకు అవకాశం కల్పించినందుకు పాఠశాల యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలిపారు తరువాత నృత్యదర్శకులు హేమసాయి, జ్యోతిర్మయిలకు దుశ్శాలువ కప్పి సంస్కృతి గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ పి. ఉదయనాగశ్రీ, ప్రిన్సిపాల్ సీతాలక్ష్మి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రామలక్ష్మి, ఉపాధ్యాయులు పూజింత, లీలా లు పాల్గొన్నారు.

## పరవాడ ప్రభుత్వ పాఠశాలకు వంట పాత్రల పంపిణీ



**జయభేరి, పరవాడ:**

పరవాడ గ్రామంలో ఉన్న స్థానిక ప్రభుత్వ బాల, బాలికల పాఠశాలకు రామ్ కీ ఫౌండేషన్ వారు సిఎస్ఆర్ కార్యాక్రమంలో భాగంగా వంట పాత్రలు , స్టవ్, మిక్సర్ మరియు కుక్కర్ ను అందించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఫార్మాసిటీ లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ గిరిధర్ బక్షి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల నుంచి చదువుకుంటున్న వారు ఎంతోమంది ఉన్నత శిఖరాలను అధిరోహించారని, పరవాడ పాఠశాలలో విద్యార్థులు కూడా కష్టపడి చదివి అత్యున్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. రాంకీ డిప్యూటీ హెడ్ డాక్టర్ కే శ్రీకాంత్ మాట్లాడుతూ రామ్ కి ఫౌండేషన్ సి ఎస్ ఆర్ ద్వారా ఫార్మాసిటీ పరిసర ప్రాంతాల స్కూళ్లలో అవసరమగు మౌలిక సదుపాయాల కొరకు కృషి చేస్తుందని, గతంలో కూడా పరవాడ స్కూలులో సెప్టిక్ ట్యాంక్ నిర్మించడం జరిగింది. అలాగే పరవాడ స్కూలుకు కంప్యూటర్ ల్యాబ్ మంజూరు చేయటం జరిగినది వాటి సంబంధించిన పనులును తొందరలోనే స్టార్ట్ చేస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ అధ్యక్షురాలు చుక్క ఉమా మాట్లాడుతూ వంట పాత్రలు అందజేసినందుకు రామ్ కీ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు బొడ్డు అప్పలనాయుడు మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొనడం జరిగినది.



## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని స్వదినియోగం చేసుకోండి

- కంటి వైద్య నిపుణులు డాక్టర్ కె గోపికృష్ణ

**జయభేరి, పరవాడ :**

అనకాపల్లి జిల్లా అందత్వ నివారణ సంస్థ వారి సౌజన్యంతో శంకర్ ఫౌండేషన్ విజన్ సెంటర్ మరియు అనిత ఆప్టికల్స్,సాన్విక మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ఆధ్వర్యంలో ఈనెల 13 వ తేదీన బుధవారం శంకర్ ఫౌండేషన్ విజన్ సెంటర్ అనిత ఆప్టికల్స్, పరవాడ కాటా ఎదురుగా సినిమా హాల్ జంక్షన్ నందు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనదని ఈ అవకాశాన్ని పరిసర గ్రామ ప్రజలంతా ఉపయోగించుకోవలసినదిగా కంటి వైద్య నిపుణులు డాక్టర్ కె గోపికృష్ణ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో అన్ని కంటి వ్యాధులకు ఉచితంగా కంటి పరీక్షలు చేయబడునని,శుక్లము ఆపరేషన్ కు ఎంపికైన నిరుపేదలకు డాక్టర్ సూచన మేరకు కాటారక్ట్ శాస్త్ర చికిత్స (లెన్స్) ఉచితంగా అమర్చి ఆపరేషన్ చేయబడినని ఈ శిబిరంలో కంటి ఆపరేషన్ కి ఎంపికైన వారిని అదే రోజు ఆపరేషన్ కొరకు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి బస్సులో తీసుకు వెళ్ళబడనని మరియు తిరిగి క్యాంపు వద్దకు చేర్చబడునని తెలియజేశారు. ఈ శిబిరంలో తనిఖీ చేసుకున్న తర్వాత కళ్ళజోడు అవసరమైన వారికి కేవలం 899 రూపాయలకు ఇవ్వబడునని తెలిపారు.కాబ్బటి ఈ అవకాశాన్ని పరిసర ప్రజలు అందరూ వినియోగించుకోవాలని కోరారు.

# రెసిడెన్షియల్ స్కూల్ సిబ్బంది నిర్లక్ష్యం గాయాలుపాలెయ్యిన విద్యార్థి

**జయభేరి, పరవాడ:**



ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం అచ్యుతాపురంలో ఉన్నటువంటి ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న ఆర్.యసశ్వని అనే బాలిక ప్రమాదశావత్తు వేడి సాంబార్ బేసిన్ లో పడి 50% చర్మం కాలి గాయాలపాలు అయింది. అయితే ఆ విద్యార్థినికి తగు న్యాయం చేయాలంటూ సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.రమణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ శివాజీ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.ఫణింద్ర కుమార్ లు మాట్లాడుతూ అచ్యుతాపురం ప్రాంతంలో ఉన్నటువంటి ఏపి రెసిడెన్సీయల్ పాఠశాలలో విద్యార్థిని సాంబార్ బేసిన్ లో పడి తీవ్రంగా చర్మం కాలిపోయిగాయాల పాలు అయిందని ఈ సంఘటనకు అక్కడ ఉన్నటువంటి సిబ్బందే కారణమని, ఎందుకంటే సిబ్బంది యొక్క నిర్లక్ష్యం వలన ఈ సంఘటన జరిగిందని అలాగే అక్కడ ఉన్నటువంటి సిబ్బంది విద్యార్థుల చేత పని చేయించడం వలన ఈ సంఘటన జరిగిందని ఇది జరిగి రెండు రోజులు అవుతున్నప్పటికీ కూడా ఉన్నతాధికారులు కాని, ప్రజాప్రతినిధులు కాని ఆ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించలేదు అని వాపోయారు. అలాగే ఆ బాలికకు వైద్య ఖర్చులు నిమిత్తం మొత్తం ప్రభుత్వమే చెల్లించాలని, ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ యూనియన్ లు డిమాండ్ చేశాయి. అలాగే ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలో వర్కర్స్ ని నియమించాలని, వర్కర్స్ లోపం వల్ల ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని, అందుచేత ప్రభుత్వం వెంటనే స్పందించి ఇటువంటి సంఘటనలు మరల పునరావృత్తం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.బాలాజీ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.బాబ్జి, ఎలమంచిలి డివిజన్ అధ్యక్షుడు ఆర్.కేశవ, డివైఎఫ్ఐ నాయకుడు తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఫిష్ ఫుడ్ కోర్ట్ ప్రారంభం



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 11 :**

గజ్వేల్ పట్టణంలో ఐఓసీ ఆఫీస్ పక్కన గ్రౌండ్ మైదానంలో ఫిష్ ఫుడ్ కోర్ట్ ను మల్లన్న సాగర్ ముంపు గ్రామమైన పల్లెపహాడ్ గ్రామస్తుడు ఎర్రబోయిన నాగరాజు సోమవారం తన ఫిష్ ఫుడ్ కోర్ట్ నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లన్న సాగర్ ప్రజలకు, యువతకు ఉపాధి లేక జీవనోపాధి లేక అష్ట కష్టాలు పడుతూ జీవనం సాగిస్తున్నారు. కొంతమంది ప్రజలు వారికి వచ్చిన చిన్న చిన్న పనిని చేసుకుంటూ తల్లిదండ్రులను పిల్లలను పోషించుకుంటూ బతుకు దేరువు సాగిస్తున్నారు. యువత డబ్బులను వృధా చేయకుండా వారికి నచ్చిన సొంత వ్యాపారంలో రాణించి ప్రజల మెప్పు పొందుతూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఫిష్ ఫుడ్ కోర్ట్ బందుమిత్రులతో కలిసి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని యజమాని ఎర్రబోయిన నాగరాజు తెలిపారు. యువత స్వంత వ్యాపారాల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తోటి స్నేహితులు బంధువులు తెలిపారు. వినియోగదారుల మన్నన పొందే విధంగా ముందుకు సాగాలని మిత్రులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ శరీఫా ఉమర్,మాజీ సర్పంచ్ నర్సింలు, తాజా ఉప సర్పంచ్ నాగరాజు, లైన్మెన్ కొమురయ్య, బిఆర్ఎస్ నాయకులు హైమద్, కొమ్ము నరేష్ యాదవ్, అల్లం మల్లేశం, నర్సింలు, బాబు, నర్సింలు, శేఖర్, చింటు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో అనకాపల్లి జిల్లాకు తీవ్ర అన్యాయం

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ



**జయభేరి, పరవాడ :**

ఏపీ ప్రభుత్వం 202425 వార్షిక బడ్జెట్ ను అసెంబ్లీలో ప్రవేశ పెట్టింది. 2.94లక్షల కోట్లతో ఈ బడ్జెట్ ప్రతిపాదనలు సభ ముందు ఉంచింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తన బడ్జెట్ లో సంక్షేమ రంగానికి ప్రాధాన్యత ఇచ్చారు అయ్యితే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక వార్షిక బడ్జట్లో అనకాపల్లి జిల్లాకు తీవ్ర నిరాశ పరిచిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున ఆశతో ఎదురుచూసిన తుంపాల, వేటికొప్పాక, తాండవ షుగర్ ఫ్యాక్టరీలు నడపడం కోసం రక్షిస్తామనే కనీస ప్రస్తావన కూడా బడ్జెట్ ప్రసంగంలో లేదని రాష్ట్రంలోనే అతి పెద్ద చెరుకు పండించే ప్రాంతం ఉన్న దీనిని కాపాడుకోకుండా, ఎన్ని పారిశ్రామిక విధానాలు ప్రకటించినా, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేస్తామన్నా ప్రజలను మోసగించడం తప్ప మరొకటి కాదని అన్నారు పరవాడ మండలంలో తాడి, మూల స్వయంవరం గ్రామం తరలింపు గురించి కనీస ప్రస్తావన లేదు అని తెలిపారు.

# చీపురుపల్లి వెస్ట్ స్మశానవాటిక భూమి ఆక్రమణ ఫిర్యాదుపై చర్యలు



**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం చీపురుపల్లి పంచాయతీ పరిధిలో సర్వే నెంబర్ 398 15 ప్రభుత్వ స్మశానవాటిక భూమి సుమారు 34సెంట్లు వరకు భూమి ఆక్రమణకు గురైయిందని ఆ భూమిని కొంతమంది గ్రామంలో పెద్ద మనుషులు పెద్దరికం ముసుగులో ఆ భూమిని సొంత ఆస్తిగా అనుభవిస్తున్నారని అక్రమనకు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఇటీవల స్థానిక వైస్సార్సీపీ నాయకుడు మాస వరపు అప్పారావు పరవాడ మండల తహసీల్దార్ అంబేద్కర్కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.దీనిపై మండల తహసీల్దార్ వెంటనే స్పందించి గ్రామ రెవిన్యూ అధికారులుచే ఆక్రమణకు గురైన 34 సెంట్ల భూమి ప్రభుత్వ భూమా కాదా అని సర్వే చెయ్యించి స్మశానవాటికతో కలిసి ఉన్న ఫిర్యాదు చెయ్యబడిన స్థలం ప్రభుత్వ భూమిగా నిర్ధారణకు రావడంతో సోమవారం అధికారులుచే జేసీబీచే చదును చెయ్యించి భూమిని స్వాధీనం చెసుకొని హెచ్చరికబోర్డులు పెట్టారు అలాగే గతంలో ఉన్న గ్రామ స్మశానవాటికను స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావడం జరిగింది. దీనిపై గ్రామంలో ప్రజలు అధికారులు తీసుకొన్న చర్యలుపై హర్షం వ్యక్తం చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో చీపురుపల్లి వెస్ట్ వీఆర్వో హేమలత,సర్వేయర్ అనిల్, విఆర్ఏ లు పాల్గొనడం జరిగింది.

## ఆర్థిక సహాయం అందజేత



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 11 :**

మండల కేంద్రమైన ములుగులో కుమ్మరి కిష్టయ్య మరణించాడు విషయము తెలుసుకున్న తెలంగాణ స్టేట్ బీఆర్ఎస్ యూత్ వింగ్ &ఏజెడ్ ఫౌండేషన్ చైర్మన్ జుబైర్ వారి కుటుంబాన్ని మానవతా దృక్పథంతో పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. వారి వెంట మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్ ఇతరులు పాల్గొన్నారు.



## ఆర్డీవో ను బిజేపి రాష్ట్ర నాయకులు

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 11 :**

గజ్వేల్ నూతన ఆర్డీవో పీవీఎల్ చంద్రకళ ఇటీవల బాధ్యతలు చేపట్టారు.ఈ నేపథ్యంలో సోమవారం గజ్వేల్ ఆర్డీవో ను రాష్ట్ర బిజేపి నాయకులు నందన్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నందన్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం లోని భూ సమస్యలు పరిష్కారం చేసే విధంగా కృషి చేయాలన్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చే రైతులకు, విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు.

## రాష్ట్రస్థాయి వాలిబాల్ పోటీలకు గజ్వేల్ విద్యార్థులు




**జయభేరి, గజ్వేల్, నవంబర్ 11 :**

ఉమ్మడి మెదక్ జిల్లా తరపున వాలీబాల్ అండర్ 14 బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు బి.అక్షిత మరియు ఎస్.పవిత్ర అండర్ 17 వాలీబాల్ బాలబాలికల విభాగంలో స్వామి నాయక్, కావ్య,ఇందు,దీక్షేశ్వరి ఎంపిక చేయబడ్డారు.వీరు శనివారం నాడు జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా క్రీడాకారుల ఎంపికలో భాగంగా చేగుంటలో నిర్వహించిన పోటీల్లో తమ మెరుగైన ప్రతిభను ప్రదర్శించి ఎంపిక చేయబడ్డారు. వీరిని పాఠశాల. ప్రధానోపాధ్యాయులు కరీముద్దీన్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ch.ప్రశాంత్,పాఠశాల ఉపాధ్యాయ బృందం ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు నీరుడి ఆండాలు అభినందించారు. కాగా రాష్ట్ర స్థాయి పోటీలు మెదక్ జిల్లా చెగుంటలో ఈ నెల 17 వ తేది నుండి జరగనున్నాయి.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

- ఉమ్మడి మెదక్ డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 11 :**

ములుగులో కుమ్మరి కిష్టయ్య మరణించిన విషయం తెలుసుకొని డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా డైరెక్టర్ బట్టు అంజి రెడ్డి వారి కుటుంబాన్ని మానవతా దృక్పథంతో పరామర్శించి 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. వారితో పాటుగా మాజీ ఎంపిటిసిలు శ్రీనివాస్ గౌడ్,లింగ హరిబాబు, మాజీ ఉపసర్పంచ్ కరుణాకర్ రెడ్డి వార్డు సభ్యులు ఆకుల శ్రీరామ్ పూతాడి అనిల్ తెగుళ్ల శ్రీనివాస్ తోడేటి నరేందర్ సీనియర్ నాయకులు విలేజ్ ప్రెసిడెంట్ కుమ్మరి బాలరాజు తూర్పుంటి లక్ష్మణ్ తదితరులు వారి కుటుంబాని పరామర్శించారు.

## కుంట భాస్కర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- ప్రియాంక కుటుంబానికి మూడెకరాల భూమిని కేటాయించాలి
- కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కల్లి బాలకిషన్




**జయభేరి, గజ్వేల్, నవంబర్ 11 :**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో దళిత వివాహిత ప్రియాంక కుంట భాస్కర్ వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకుంది. ప్రియాంక మృతికి కారమైన గుంట భాస్కర్ పై ఎస్సీ ఎస్టీ అత్యాచారం అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాల కిషన్ డిమాండ్ చేశారు. సిద్ధిపేటలో ప్రజావాణి కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. మృతురాలు ప్రియాంకకు ఇద్దరు కూతుర్లు రెండు సంవత్సరాలు పెద్ద పాప ఐదు నెలల చిన్న పాప ఉన్నారని తెలిపారు. ప్రియాంక కుటుంబానికి మూడెకరాల భూమిని కేటాయించాలని కోరగా కలెక్టర్ గారు స్పందించి మర్కుక్ తాసిల్దార్ వివరాలు తెలుపాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆ కుటుంబానికి న్యాయం చేస్తానని తెలిపిన కలెక్టర్ మనో చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**జయభేరి, మేడ్చల్:**

గుండ్లపోచంపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ విజయ్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నైబర్ హుడ్ 11కేవీ ఫిడర్ మరమ్మతు పనుల కారణంగా ఉదయం 11:00 గం.ల నుండి సాయంత్రం 4:00 గం.ల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడ నుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ తెలిపారు. విద్యుత్ నిలిపివేత ప్రభావిత ప్రాంతాలైన లక్ష్మీ నగర్ కాలనీ, మణిక్యారెడ్డి నగర్ కాలనీ, ట్రైడెంట్ అపార్ట్మెంట్, ఆర్జిత 1,2,3, విల్లాస్, నైబర్ హుడ్ విల్లాస్, ఏజీ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ పేర్కొన్నారు.

# సర్వేకు సహకరించండి..!

- అన్ని కులల కోసంమే
- బీఆర్ఎస్ కుట్ర రాజకీయాలు
- సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్నా బిఆర్ఎస్, బిజేపి
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి




**జయభేరి, గజ్వేల్, నవంబర్ 11 :**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగనాలపై బిజెపి టిఆర్ఎస్ తప్పుడు ప్రచార చేస్తూ ప్రజల్లో అపోహాలు నింపుతున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తెలిపారు. మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగనన కార్యక్రమం గురించి తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై మండిపడ్డారు.గతంలో రాహుల్ గాంధీ ప్రజల సమక్షంలో మాట ఇచ్చినట్టుగానే వారి ఆదేశాల మేరకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీ కులగణన చేపట్టడం జరిగింది దీని ద్వారా మన రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఉన్న బీసీ, ఎస్సీలకు రాజకీయంగా విద్యాపరంగా ఆర్థికపరంగా అన్ని విధాలుగా సమ న్యాయం చేసే విధంగా అలాగే, ఈ కులగణ ద్వారానే సామాన్య ప్రజలకు సంబంధించిన ఆర్థిక స్థితిగతులను వారికి రావాల్సిన కావాల్సిన పథకాల గురించి రేపు రాబోయే బడ్జెట్లో వారికి కేటాయించాల్సిన ఆర్థిక వనరుల విషయంలో సరైన సమాచారం ఉంటుందని అందువల్ల రాష్ట్ర ప్రజలందరూ కూడా ఈ సర్వేకు సహకరించాలని అలాగే ఈ కుల ఘనన విషయంలో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కఠిహ చర్యలు తీసుకునే విధంగా కూడా ఫిర్యాదులు చేస్తామని ప్రజలు ఎవరు నమ్మవద్దని బీసీలను సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా తొక్కి పెట్టాలని సామాజిక మాధ్యమాల్లో కొంతమంది చేస్తున్న ఈ విష ప్రచారాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ పార్టీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వహీద్ ఖాన్ సీనియర్ నాయకులు గాడి పల్లి శ్రీనివాస్ , ఊడేంశ్రీనివాస్ రెడ్డి, శివారెడ్డి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, అజ్గర్ కొడకండ్ల బాలు డప్పు గణేష్ ఆంజనేయులు యాదవ్ , కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు శివులు గుండు లక్ష్మణ్ , ముట్రాజ్ పల్లి జాంగిర్ శ్రవణ్ సైదమైన లింగం పాల్గొన్నారు

# ఏండ్లు గడిచిన నిర్వాసితులకు పరిహారం అందేనా...?

- పరిహారం అందని కుటుంబాలకు వెంటనే చెల్లించాలి:

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 11 :**




సిద్దిపేట జిల్లాలో నిర్మించిన మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు రావల్సిన పరిహారం వెంటనే అందజేయాలని సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వాసితులకు రావల్సిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు, డబుల్ బెడ్రూం ఇల్లు రిజిస్ట్రేషన్ మరియు ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి సమస్యలను గురించి కలెక్టర్ తెలియజేశారు .నిర్వాసితులను గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీకి తరలించి నాలుగు సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు స్మశాన వాటిక నిర్మాణం చేపట్టలేదని, వెంటనే స్మశాన వాటిక నిర్మాణం చేపట్టాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం వెంటనే మల్లన్న సాగర్ నిర్వాసితులకు రావల్సిన పరిహారాలను చెల్లించని యెడల కలెక్టర్ కార్యాలయంలో ధర్నాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సజ్జని కుమారి, సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు గూడెం పద్మా, గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగు కృష్ణ, మల్లన్న సాగర్ భూ నిర్వాసితులు పాల్గొన్నారు.





## లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పర్యవేక్షించిన రేవూరి

**జయభేరి, పరకాల, నవంబర్ 11:**

పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ మండలం కొనాయమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. పంపు హౌస్, పంపు మోటర్లకు సంబంధించిన పనులను ఎమ్మెల్యే పర్యవేక్షించారు. అనంతరం అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కొనాయమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కింద 14000 వేల ఎకరాలకు ఆయకట్టు నీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డిసెంబర్ 15 లోపు మోటార్ల ట్రయల్ రన్ నిర్వహించేలా చర్యలు చేపట్టాలని, పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే గ్రావిటి కాలువ 12 km పూర్తి అయినందున దానిలో నీరు నిలువ వుంచే విధంగా రిజర్వాయర్ లాగ రూపకల్పన చేసే విధంగా గ్రౌండ్ లెవెల్స్ డిజైన్ చేయాలన్నారు. నవంబర్ 20వ తారీకు లోపు రిటైనింగ్ గోడలకు సంబంధించిన నూతన డిజైన్ కు నమూనా తయారుచేయాలని తెలిపారు.

# ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

- మైనారిటీ దినోత్సవం వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి


**పరకాల, నవంబర్ 11:**



పరకాల నియోజకవర్గంలోని దామెర మండలం ఓగ్లాపూర్ ఎస్ బి ఐ టీ లో గల మైనారిటీ పాఠశాల కళాశాలలో అబుకలాం ఆజాద్ జన్మదినాన్ని పురస్కరంచుకుని జాతీయ విద్యాదినోత్సవం, మైనారిటీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల శాసనభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ నాటి పిల్లలు దేశానికి రేపటి పౌరులు,పిల్లలు మహనీయుడైనటువంటి అబుల్ కలాం ఆజాద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, మొదటి విద్యా శాఖమంత్రిగా వారు చేసిన సేవల్ని మరిచిపోకుండా స్ఫూర్తిని తీసుకొని జీవితంలో ఎదగాలని తెలిపారు. ముస్లిం సమాజం నుండి అబ్దుల్ కలాం ఆజాద్ దేశానికి చాలా సేవలు చేశారని, పిల్లలు కూడా ఆ స్థాయిలో ఎదగాలని, తల్లి దండ్రులను, పెద్దలను, గురువులను గవ్రవించాలని తెలిపారు. చదువుతో పాటు ఆటపాటలతో రాణించాలని కోరారు, పాఠశాల చక్కగా నడుస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు. రాష్ట్రంలోని అన్నిప్రభుత్వ హాస్టల్స్, గురుకుల పాఠశాలల్లో డైట్ & కాస్మోటిక్ చార్జీలను పెంపు చేసిందని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు బలవర్ధకమైన పౌష్టికాహానాన్ని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు, మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారం, ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైలాని బాబా దర్గా పీఠాధిపతి, జనాబ్ సైలాని బాబా పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- డిఇఓ కి వినతి పత్రం అందించిన అంబేద్కర్ సేవాసమితి, ఎస్ఎఫ్ఐ నాయకులు




**జయభేరి, పరకాల, నవంబర్ 11:**

అంబేద్కర్ సేవాసమితి నాయకులు బొచ్చు చిన్నికృష్ణ,ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు ఆధ్వర్యంలో హన్మకొండ డి ఇఓ కి విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ పరకాల పట్టణంలో రెండో వార్డ్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు కాంపౌండ్ గోడ నిర్మించాలని అన్నారు. అదేవిధంగా పరకాల పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు. అమ్మ ఆదర్శ పాఠశాలలకు వచ్చిన నిధులతో పనులు పూర్తి కాకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధి వెంటనే పర్యటించి కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.

# కులగణన సర్వే ను పర్యవేక్షిస్తున్న బొమ్మకంటి

- బడుగు బలహీన వర్గాల బాగు కోసం కులగణన సర్వే

**జయభేరి, పరకాల, నవంబర్ 11:**



పరకాల మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కులగణన కార్యక్రమాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారంగా సోమవారం రెండవ వార్డులోని బ్లాక్ నంబర్ 15,16 ఎమ్యునేటర్లు రవి, బి ఎల్ ఓ పూర్ణిమలు నిర్వహిస్తున్నటువంటి సర్వేను పర్యవేక్షించి కుటుంబ సభ్యులను ఎలా ఆధారాలు సేకరిస్తున్నారని ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చారిత్రాత్మకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కులగణన అనేది మన రాష్ట్రంలో ప్రారంభమైందని కుల గణన అనేది బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, మన ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో కులగణనపై హామీ ఇచ్చారు. కులగణను చేపట్టి ఆయా కులాల జనాభాను బట్టి రిజర్వేషన్లు కూడా నిర్ణయించి సామాజిక న్యాయాన్ని సంపూర్ణంగా అమలు చేస్తామని కచ్చితంగా హామీ ఇచ్చారని కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో కేబినెట్ నిర్ణయం తీసుకొని పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేపట్టినందున దీనిని ప్రజలందరూ స్వాగతించి సహకరించాలని, దీనిని బట్టి ఈ సర్వే బడుగు, బలహీన వర్గాల బాగు కోసం కృషి చేస్తున్న ఈ సర్వే కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు.

## సిసి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**జయభేరి, పరకాల, నవంబర్ 11:**

సోమవారంపరకాల నియోజకవర్గంలోని గీసుగొండ మండలం కొనాయమాకుల గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరకాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. గత ప్రభుత్వ పాలకుల చేతుల్లో గ్రామాలు నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైనాయని, నేడు కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.

# జాతీయ మైనార్టీ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండలం కొండభిమనపల్లి గ్రామ పరిధిలోని దేవరకొండ మైనార్టీ గురుకుల పాఠశాల(బాలుర)లో నిర్వహించిన జాతీయ మైనార్టీ దినోత్సవ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటి ఎడ్యుకేషనల్ మినిస్టర్ చేసిన గౌరవనీయులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం రోజు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ డే గా జరుపుకోవడం ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు, పిరమిడ్ విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి అనీ, ఈ ఒక్క మైనారిటీ విద్యార్థుల కొరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాశాల మరియు పాఠశాలలో చదివే విద్యార్థుల కొరకు ఒక్కో విద్యార్థికి ఒక సంవత్సరానికి లక్ష 19 వేల రూపాయలు ఖర్చు చేస్తుందని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉన్నత విద్యను అందించి ప్రతి పేద విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరి వారి యొక్క తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తెచ్చువలనే ఉద్దేశంతో ప్రతి విద్యార్థికి మంచి విద్యను అందించాలని



భావనతో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేద విద్యార్థి కొరకు ప్రత్యేక చొరవతో ఉన్నత విద్యను అందిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మైనార్టీ నాయకులు ఖాభీర్,ఉప సర్పంచ్ మహేందర్ నాయక్,యువ నాయకులు సుభాష్ నాయక్, ఆర్ ఎల్ సి విష్ణుమూర్తి,ప్రిన్సిపాల్ అశోక్, సలీం, కలీం అన్సారి తదితరులు పాల్గొన్నారు.



## లాల్ గడి మలక్ పేట గ్రామంలో మంగళవారం కార్తీక దీపోత్సవం

- భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని బ్రహ్మకుమారీస్ సభ్యుల పిలుపు

**జయభేరి, నవంబర్ 11:**

కార్తీక మాసం సందర్భంగా మేడ్చల్ జిల్లా లాల్ గడి మలక్ పేట్ గ్రామంలోని హనుమాన్ మందిరంలో మంగళవారం సాయంత్రం బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్తీక మాసంలో వెలిగించే జ్ఞాన దీపం అన్ని కష్టాలను తొలగిస్తుందని ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ సభ్యులు తెలిపారు. అదేవిధంగా పరమశివుణ్ణి ఆరాధిస్తూ కార్తీక దీపం వెలిగిస్తే అన్ని రకాల మానసిక శారీరక సమస్యలు తొలగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని కస్తూరి హరీష్ఆచార్య ఆలయ అర్చకులు (శ్రీ రామానుజ యాగ్నిక పీఠం శామీర్ పేట్ సహాయ కార్యదర్శి) వారు కోరారు.

## ఆరోగ్య శ్రీ సేవలను పొందడం ప్రజలు హక్కుగా భావించాలి

- ప్రభుత్వ ఆస్పత్రులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- సీఎం సహాయ నిదితో నిరుపేదలకు ఆర్థిక భరోసా ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

ఆరోగ్యశ్రీ సేవలను పొందడం ప్రజలు హక్కుగా భావించాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో సోమవారం రాయికల్ మండలం 102 మందికి రు. 48.21లక్షలు చెక్కులు, సారంగాపూర్, బీర్ పూర్ మండలాలకు చెందిన 104 మందికి రు.57.18 లక్షలు మొత్తం రు.1 కోటి 5 లక్షల విలువైనసీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు జీవన్ రెడ్డి పంపిణీ చేశారు.సీఎం సహాయ నిది చెక్కులు తీసుకునేందుకు వచ్చిన లబ్ధిదారులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేరు పేరున పలుకరిస్తూ..ఆప్యాయంగా మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు..ప్రజలకు విద్యా, వైద్య ఉచితంగా అందించడం ప్రభుత్వ బాధ్యత గా భావించి సీ ఏం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సదుపాయాలు మెరుగు పర్చడంతోపాటు,ఆరోగ్యశ్రీతో కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ లో ఉచిత వైద్య సేవలను 5 లక్షల నుండి రు.10లక్షలు పెంచారని,ప్రజలు ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్య సేవలు పొందాలని,అలాగే ప్రజలు ఆరోగ్య శ్రీ వైద్య సేవలు వినియోగించుకోవడం హక్కుగా భావించాలన్నారు.ఆరోగ్య శ్రీ లో లేని వైద్య సేవలకు నిరుపేదలకు ఆర్థికంగా తోడుగా నిలిచేందుకు, ఆర్థిక భరోసా కల్పించేందుకు సీఏం సహాయ నిది తోడ్పడుతుందని చెప్పారు. ఆరోగ్యశ్రీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు..ఎవరికి ఏ ఆపద ఉన్న నేనున్నాను.. ఫోన్ చేస్తే సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు మసర్ధి రమేష్, జితేందర్ యాదవ్, కొండ్ర రామచంద్రారెడ్డి, గోపు రాజిరెడ్డి,ఎన్నం మధుకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ భవన నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే బాలు నాయక్

**జయభేరి, డిండి :**

డిండి మండల పరిధిలోని ఐటిఐ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ భవన నిర్మాణ పురోగతి పనులను .పార్టీ శ్రేణులు, కాంట్రాక్టర్, అధికారులతో కలిసి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ సోమవారం పరిశీలించారు.అనుకున్న రీతిలో నిర్మాణాలు జరుగుతున్నాయని,కానీ నిర్మాణా పనులు మరింత త్వరితగతిన పూర్తయ్యేందుకు అధికారులు, కాంట్రాక్టర్లు అధిక చొరవ చూపాలని అన్నారు. నాణ్యతలో ఎక్కడ కూడా రాజీ పడకుండా భవనాలను నాణ్యమైన మెటీరియల్ తో స్ట్రాంగ్ గా నిర్మించాలని అన్నా



రు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు ,మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మేకల కాశన్న, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ నాగార్జున రెడ్డి,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవర్ధన్ రావు,మాజి సర్పంచ్ లక్పతి నాయక్,నూకం వెంకటేష్, ఖాలీమ్,పొలం లక్ష్మన్,సిపిఐ నాయకులు శైలేష్, విజేందర్ రెడ్డి,యువ నాయకులు గడ్డమీది సాయి, బాబు రామ్ నాయక్, షేక్ ఉమార్,ఎంపీడీవో వెంకన్న, తహసీల్దార్ ఆంజనేయులు, రఫాక్,ఎ ఈ లు అప్పారావు, సంతోష్ రెడ్డి,ప్రిన్సిపాల్ రాధాకృష్ణ,టీ ఓ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆధునిక కూరగాయల సాగులో మహిళలకు శిక్షణ

- FLO హైదరాబాద్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్రాప్ షోకేస్
- ఆధునిక కూరగాయల సాగులో 100 మంది మహిళలకు శిక్షణ

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 11:**

మేడ్చల్ సమీపంలోని రావల్కోర్ గ్రామంలో శనివారం నిర్వహించిన క్రాప్ షోకేస్తో ఎఫ్ఎల్ఓ హైదరాబాద్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ట్రెయినింగ్ ఉమెన్ ఫర్ మోడరన్ వెజిటబుల్ ఫార్మింగ్ ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తించింది. FLO హైదరాబాద్ ఈ ఏడాది మేలో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ట్రైనింగ్ ఉమెన్ వెజిటబుల్ ఫార్మింగ్'ను ప్రారంభించింది. దాదాపు 50 హైబ్రిడ్ రకాల కూరగాయలు, ఆకుకూరలను పండించడం, నిర్వహించడం, పండించడంలో మహిళలకు శిక్షణ ఇవ్వడం.. ఇప్పుడు వారు పంట యొక్క ఒక సీజన్ను పూర్తి చేసారు.వారు రెండు సంస్థల నుండి వచ్చిన సందర్శకుల సమూహానికి ఒకేలా ప్రదర్శించారు. వారు నేర్చుకున్న వాటిని, ఆ నైపుణ్యాలను ఎలా ఉపయోగించారు. ఫలితం ఏమిటి..

క్రాప్ షోకేస్ కార్యక్రమంలో అగ్రిప్రెన్యూర్ ఈటల క్షమితా రెడ్డి, FLO హైదరాబాద్ ఇనిషియేటివ్ మెంటార్ శుభ్రా మహేశ్వరి, FLO గత చైర్పర్సన్, మంజుల రెడ్డి, FLO సీనియర్ సభ్యులు పాల్గొన్నారు. FLO హైదరాబాద్ చాప్టర్, ఈస్ట్వెస్ట్ సీడ్ నాలెడ్జ్ ట్రాన్స్ఫర్ ఫౌండేషన్ మధ్య సహకారంతో 16 గ్రామాలకు చెందిన 100 మంది మహిళా రైతులకు వాణిజ్య కూరగాయల వ్యవ



సాయం, వ్యవస్థాపకతలో నైపుణ్యాలు, గ్రామీణ వర్గాలలో స్థిరమైన వృద్ధి, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ప్రోత్సహిస్తుంది. మహిళా రైతుల సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడం, మెరుగైన ఉత్పాదకత, మెరుగైన నాణ్యతను మాత్రమే కాకుండా, వారి వ్యవసాయ ప్రయత్నాల దీర్ఘకాలిక స్థిరత్వాన్ని నిర్ధారించే అధునాతన వ్యవసాయ పద్ధతులపై దృష్టి సారించడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. అదనంగా, మహిళలకు డిజిటల్, ఆర్థిక అక్షరాస్యత బేసిక్స్, గోటుమార్కెట్ వ్యూహాలు, పొదుపుపై సెషన్లను అందజేస్తున్నారు.

ప్రతిష్టాత్మక చొరవ గురించి మాట్లాడుతూ.. FLO హైదరాబాద్ చైర్పర్సన్ ప్రియా గజ్జర్, ప్రాజెక్ట్ యొక్క పరివర్తన ప్రభావాన్ని నొక్కి చెప్పారు. "మహిళా రైతులకు సాధికారత కల్పించడం అంటే మొత్తం సంఘాలను ఉద్ధరించడమే. ఈ ఏడాది పొడవునా కార్యక్రమం ద్వారా, మేము నైపుణ్యాలను అందించడమే కాకుండా మహిళల్లో విశ్వాసం, ఆర్థిక ఏజెన్సీని కూడా నింపుతున్నాము. ఇది సమ్మిళిత వృద్ధికి కీలకం. ఈ రోజు మన మహిళా రైతుల ఆత్మవిశ్వాసం..చిరునవ్వులు జీవనోపాధి ఉత్పత్తి శక్తిని వారి చేతుల్లో ఉంచాలనే మా సంకల్పాన్ని రెట్టింపు చేసింది. మా ట్రైనర్ మోడల్ ట్రైనర్ అంటే ఈ మహిళల్లో ప్రతి ఒక్కరు వారి తక్షణ కమ్యూనిటీలలో చాలా మందికి బోధించగలరు. నేర్చుకోవడం, సంపాదించడం, బోధించడం అనే చక్రం ఇలా కొనసాగుతుంది".

క్రాప్ షోకేస్ సీసా పొట్లకాయ, చేదు పొట్లకాయ, బెండకాయ, ఓక్రా, స్వీట్ కార్న్, క్యాలీఫ్లవర్, మేరిగోల్డ్ పువ్వుల వంటి కూరగాయలను హైలైట్ చేసింది ప్రతి ఒక్కటి దాని మార్కెట్ విలువ, స్థిరత్వం కోసం జాగ్రత్తగా ఎంపిక చేయబడింది. ఈస్ట్వెస్ట్ సీడ్ నాలెడ్జ్ ట్రాన్స్ఫర్ బృందం మహిళా రైతులకు మద్దతు ఇవ్వడంలో, శిక్షణ ఇవ్వడంలో కీలక పాత్ర పోషించింది ఈ కార్యక్రమం. ఈస్ట్వెస్ట్ సీడ్ ఇండియా కంట్రీ జనరల్ మేనేజర్ జి.సి.శివకుమార్ సహకారానికి తన నిబద్ధతను వ్యక్తం చేశారు. "మహిళా రైతులకు మంచి పంటలు పండించడం, మెరుగైన జీవనోపాధిని సాధించడం మా లక్ష్యం. FLO హైదరాబాద్తో ఈ భాగస్వామ్యం, మా మహిళా రైతుల అద్భుతమైన అంకితభావం భాగస్వామ్య దృక్పథం, కనికరంలేని కృషికి నిజంగా ఉదాహరణ. శాశ్వతమైన మార్పును సృష్టించేందుకు మేము లోతుగా కట్టుబడి ఉన్నాము. FLO హైదరాబాద్ యొక్క రెసిలెంట్ రూట్స్ ప్రాజెక్ట్ UVL ఆనంద నేతృత్వంలో సమతా ధరేవా మద్దతుతో అభివృద్ధి, ఆశ, పరివర్తనతో కూడిన దాని ప్రయాణాన్ని కొనసాగించడానికి సిద్ధంగా ఉంది. ఇది ఎక్కువ మంది మహిళా రైతులకు వ్యవసాయంలో అగ్రగామిగా మారింది.





## ప్రతీ ఉద్యోగి ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచన

- జూనియర్ అసిస్టెంట్ సురేష్ మృతికి సంతాపం తెలిపిన జిల్లా అదనపు కలెక్టర్, ఉద్యోగులు

**జయభేరి, నవంబర్ 11:**

మేడ్చల్ జిల్లా మత్స్య శాఖ విభాగంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న సురేష్ ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. కాగా సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సురేష్ మృతికి సంతాపంగా తోటి సిబ్బంది మరియు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కలిసి సురేష్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏవో రామ్మోహన్ మాట్లాడుతూ జూనియర్ అసిస్టెంట్ సురేష్ మంచి వ్యక్తిత్వం కలిగిన వాడని ఆయన మృతి చెందడం బాధాకరమన్నారు. వృత్తి పట్ల మంచి పేరు తెచ్చుకున్నాడని అన్నారు. ప్రతీ ఒక్కరు వ్యక్తిగతంగా ఎన్ని ఇబ్బందులు ఉన్న ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని, ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సుగుణబాయి తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రంథాలాయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

- గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న గ్రంథాలయాలను గ్రామ ప్రజలు, యువత సద్వినియోగం చేసుకోవాలి
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**జయభేరి, పరకాల, నవంబర్ 11:**

సోమవారం పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ మండలం కొనాయమాకుల గ్రామంలో నూతన గ్రంథాలయమును ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ్రంథాలయాల నిర్వహణ,పుస్తకాల ఏర్పాటుకు ఎన్నారైలు, ప్రభుత్వ ఉద్యోగులు, దాతలు ముందుకు రావాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రంథాలయాలను పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తుందన్నారు. నిరుద్యోగులకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనిచేస్తుందని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రంథాలయాలను గ్రామాలలో ఏర్పాటు చేసుకోవాలని, ఇందుకోసం గ్రామంలోని ఎన్నారైలు, ప్రభుత్వ ఉద్యోగులు ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి ఎమ్మెల్యే బాలు నాయక్



**జయభేరి, డిండి :**

డిండి మండల పరిధిలోని డిండి చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని,జిల్లా మత్స్యకార అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు,నాయకులతో కలసి ఉచిత చేప పిల్లలను పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తూ కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాల్లో చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం చేయడానికి చేప పిల్లలను పంపిణీ కార్యక్రమం ఎంతోగాను ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మేకల కాశన్న, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, PACS చైర్మన్ నాగార్జున రెడ్డి,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవర్ధన్ రావు,మాజి సర్పంచ్ లక్పతి నాయక్,నూకం వెంకటేష్, ఖాలీమ్,పొలం లక్ష్మన్,CPI నాయకులు శైలేష్, విజేందర్ రెడ్డి,యువ నాయకులు గడ్డమీది సాయి, బాబు రామ్ నాయక్, షేక్ ఉమార్,సొసైటీ డైరెక్టర్లు లక్ష్మి, శ్రీనివాస్, మాత్స్యకార అధికారి మారయ్య,ఎంపీడీవో వెంకన్న, తహసీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ట్విస్ట్

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 11:**

తెలంగాణలో గత ప్రభుత్వం చేసిన నిర్వాకాలకు నిలువెత్తు నిదర్శనం ఫోన్ ట్యాపింగ్ కేసు. ప్రతిపక్షనేతలు, అధికారుల ఫోన్లు ట్యాప్ చేస్తూ వారికి కదలికలపై గత ప్రభుత్వం నిఘా పెట్టింది. అంతేకాదు.. అనుమానం ఉన్న సొంత మా పార్టీ నేతలు కూడా బాధితుల జాబితాలో ఉన్నారనే వాదన కూడా ఉంది. ఇక్కడితో ఆగినా రకంగా ఉండేది. న్యాయమూర్తుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయనే వారు కూడా చాలా మంది ఉన్నారు. ఇంకా లోతుగా విచారిస్తే మరిన్ని సంచలనాలు బయటపడే అవకాశం లేకపోలేదు.బీఆర్ఎస్కు మరో షాక్ తగిలింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు నోటీసులు వెళ్లాయి. విచారణకు హాజరుకావాలని నోటీసులిచ్చారు పోలీసులు. అయితే ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావుకు ఇటీవల అమెరికా గ్రీన్ కార్డు మంజూరు చేసింది. దీంతో ఈ కేసు కీలక మలుపు తిరిగింది. ప్రభాకర్ రావు డైరెక్షన్లోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఈ కేసులోని నిందుతులంతా స్టేట్మెంట్ ఇచ్చారు. అయితే.. ముందుగానే ఇదంతా గ్రహించిన ఆయన పక్కా ప్లాన్ చేసి అమెరికాకు పరార్ అయ్యారు. అమెరికాలోని ఉన్న తన కుటుంబ సభ్యుల ద్వారా గ్రీన్కార్డుకు అప్లై చేసుకున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎలక్షన్ రిజల్ట్స్ రాకముందు నుంచే అమెరికాలో సెటిల్ అవ్వడానికి ఏర్పాట్లు మొదలు పెట్టారు.




## లేడీ కిల్లర్

జ్యోతి పూర్వాజ్ ప్రధాన పాత్రలో రూపొందుతోన్న యాక్షన్ థ్రిల్లర్ 'కిల్లర్'. పూర్వాజ్ కీలక పాత్ర పోషిస్తూ, స్వీయదర్శకత్వంలో ప్రజయ్ కామత్, ఎ.పద్మనాభరెడ్డిలతో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం నిర్మాణ దశలో ఉంది. ప్రమోషన్‌లో భాగంగా ఆదివారం ఈ సినిమాలోని జ్యోతి పూర్వాజ్ పాత్రను పరిచయం చేస్తూ మోషన్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఓ చేత్తో గొడ్డలి పట్టుకొని, మరో వైపు కూరగాయల సంచిని భుజాన తగిలించుకొని సీరియస్‌గా చూస్తున్న జ్యోతి పూర్వాజ్‌ని ఈ ఫస్ట్‌లుక్‌లో చూడొచ్చు. వెనుక అద్దంలో జ్యోతి పూర్వాజ్ ప్రతిబింబానికి బదులుగా గొడ్డలి పట్టుకున్న ఉమెన్ రోబో కనిపిస్తుండటం ఈ పోస్టర్‌లో విశేషం. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి కెమెరా: జగదీశ్ బొమ్మిశెట్టి, సంగీతం: అషీర్ ల్యూక్, సుమన్ జీవరత్నం, నిర్మాణం: థింక్ సినిమా, మెర్జ్ ఎక్స్ఆర్, ఏయు అండ్ ఐ.



## లక్ష్మీరాయ్ త్రిపాత్రాభినయం

లక్ష్మీరాయ్ ప్రధాన పాత్రలో, గురుప్రసాద్ దర్శకత్వంలో రూపొందిన తమిళ చిత్రం 'ఝాన్సీ ఐపీఎస్'. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత ప్రతాని రామకృష్ణగౌడ్ ఈ నెల 22న తెలుగులో విడుదల చేస్తున్నారు. తమిళంలో సూపర్‌హిట్ అయిన ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నందుకు ఆనందంగా ఉందని, లక్ష్మీరాయ్ ఇందులో త్రిపాత్రాభినయం చేశారని, మాదక ద్రవ్యాలతో విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ ముఠా ఆటకట్టించే ఐపీఎస్ ఆఫీసర్‌గా, గ్రామాల్లో రౌడీల ఆగడాలకు అడ్డుకట్ట వేసే ఉగ్రనారిగా, కుర్రకారుని ఉర్రూతలూగించే అందాలరాశిగా లక్ష్మీరాయ్ నట విశ్వరూపాన్ని ఇందులో చూస్తారని ప్రతాని రామకృష్ణగౌడ్ చెప్పారు. ఇంకా నటి ఆక్సాఖాన్, నటుడు జె.వి.ఆర్ కూడా మాట్లాడారు.





## 'ఇంద్ర'ను తలపించేలా?

రామ్‌చరణ్ 'గేమ్‌చేంజర్' జనవరి 10న సంక్రాంతి కానుకగా విడుదలవుతున్న విషయం తెలిసిందే. దర్శకుడు శంకర్ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రామ్‌చరణ్ ఇంట్రడక్షన్ ఫైట్ గురించి ఫిల్మ్ సర్కిల్స్‌లో ఆసక్తికరమైన చర్చ నడుస్తుంది. ఈ ఒక్క ఎపిసోడ్ కోసమే నిర్మాత దిల్‌రాజు కోట్లు ఖర్చు చేశారని ఇన్‌సైడ్ వర్గాలు చెబుతున్నాయి. ట్రైన్‌లో వస్తున్న రామ్‌చరణ్‌ని రౌడీలు అటకాయించడంతో ఈ ఫైట్ మొదలవుతుందట. రైలు పట్టాలపై జరిగే ఈ భారీ ఫైట్లో వందల సంఖ్యలో ఫైటర్లు పాల్గొన్నారని, సన్నివేశం డిమాండ్ మేరకు హెలికాప్టర్‌ని కూడా వాడారని సమాచారం. కథలో చాలా కీలకమైన ఎపిసోడ్ ఇదని ఇన్‌సైడ్ టాక్. చిరంజీవి 'ఇంద్ర' హెలికాప్టర్ ఫైట్‌ని గుర్తు చేసేలా ఈ ఫైట్ ఉంటుందని తెలుస్తున్నది. మెగా అభిమానులకు ఇది నిజంగా శుభవార్తే.

## గీత రచయితగా రికార్డ్

గీతరచయిత అనంతశ్రీరామ్ బెస్ట్ లిరిక్ రైటర్‌గా ఐఫా అవార్డును దక్కించుకున్నారు. ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య ముఖ్య తారలుగా సాయిరాజేశ్ దర్శకత్వంలో ఎస్‌కేఎన్ నిర్మించిన 'బేబీ'(2023) చిత్రం కోసం ఆనంతశ్రీరామ్ రాసిన 'ఓ రెండు మేఘాలిలా..' పాటకు ఈ అవార్డు లభించింది. దీంతో 'బేబీ' సినిమాకు బెస్ట్ లిరిక్ రైటర్‌గా అన్ని మేజర్ సంస్థల అవార్డ్స్‌నూ అనంతశ్రీరామ్ అందుకున్నట్టయ్యిందని మేకర్స్ ఆనందం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా అనంతశ్రీరామ్‌ని అభినందిస్తూ 'బేబీ' టీమ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రేక్షకుల రివార్డులతోపాటు ప్రతిష్టాత్మక అవార్డులు కూడా 'బేబీ'ని వరిస్తున్నాయంటే.. ఈ ఘనత ఈ ప్రేమకథను హృద్యంగా తెరకెక్కించిన దర్శకుడు సాయిరాజేష్‌కే దక్కుతుందని నిర్మాత కొనియాడారు. సాయిరాజేశ్ దర్శకత్వంలో ఈ సినిమా హిందీలోనూ రీమేక్ అవుతున్న విషయం తెలిసిందే.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com